అల్లూరి విప్లవ ,దేశభక్తి భావజాలాన్ని ప్రతీ యువత అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 126వ జయంతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ముందుగా కళాశాల ప్రిన్సిపాల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు, అల్లూరి చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.వి కృష్ణారావు మాట్లా డుతూ చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు దేశ పరిస్థితులను అధ్య యనం చేసి అనేక ప్రదేశాల్లో తిరిగి ప్రజలు పడుతున్న కష్టాలను ఆకలింపు చేసుకుని ముఖ్యంగా గిరిజనులు పడుతున్న కష్టాలు గిరిజనులపై బ్రిటిష్ ముష్కర లు చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటిష్ వారిని

గడగడ లాడించారని అన్నారు ఈ దేశం నుండి తెల్లదొరలు పోవాలని పోలీస్ స్టేషన్ ల ను ముట్టడించి మెరుపు దాడి చేయడం అల్లూరి సీతారామరాజు కి చెల్లిందన్నారు అల్లూరి సీతారామరాజు ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కోరారు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగభూషణం మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధి కోసం దేశంలో అన్ని వర్గాల వారు బాగుండాలని పోరాడిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్రం వచ్చి ఇంతకాలం గడుస్తున్నా ఆయన ఆశయాలు నెరవేరలేదు అన్నారు దేశంలో తెల్ల దొరలు పోయి నల్ల ధరలు వచ్చిన దేశంలో దారిద్రం కరువు రైతుల ఆత్మహత్యలు మహిళల హత్యలు జరుగుతూనే ఉన్నాయని మరో స్వతంత్రం కోసం విద్యార్థి వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి గౌరీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అల్లూరి సీతారామరాజు దేశభక్తి చైతన్యం కలిగి గిరిజనుల కోసం పోరాటం చేశాడని అటువంటి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని నేటి యువత విద్యార్థులు పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ .సుమన్, శ్రావణ్, భరత్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

స్వతంత్ర పోరాటంలో అల్లూరి మార్గదర్శి

వీరుల చరిత్ర భావితరాలకు బోధించాలి

జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర - విజయనగరం : భారత స్వాతంత్ర్య పోరాటానికి అల్లూరి సీతారామరాజు ఒక మార్గదర్శిగా నిలిచారని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. అతి పిన్న వయసు లోనే దేశం కోసం త్యాగం చేసి స్వతంత్ర స్ఫూర్తిని రగిల్చిన వ్యక్తిగా చరిత్ర లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఇలాంటి వీరుల గాధలను భావి తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని మంగళ వారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూల మాలలు వేసి జేసీ, డి.ఆర్.ఓ, అధికారులు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభ లో జె.సి మాట్లాడుతూ అల్లూరి లోని నాయకత్వ లక్ష ణాలను, వారి త్యాగ స్ఫూర్తిని, దేశ భక్తిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. వచ్చే 25 ఏళ్లలో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని ఆకాంక్షించారు. డి.ఆర్.ఓ గణపతి రావు మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరుడు అల్లూరి అని అన్నారు. యువత నిస్వార్థంగా ఆలోచించి దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. మెప్మా పిడి సుధాకర్ అల్లూరి దేశ భక్తిని విప రించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవులకే వన్నె తెచ్చిన రోశయ్య : కోలగట్ల

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 'కొణిజేటి' జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆర్య వైశ్యుల ముద్దుబిడ్డ, మేధావి, కార్యదక్షత గల గొప్ప నాయకుడు కొణిజేటి రోశయ్య అని ఏపీ శాసన సభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు పూర్వ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను జిల్లా, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కోలగట్ల.. తొలుత వాసవీమాతకు పూజలు చేశారు. రోశయ్య చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు వంటివారి తర్వాత ఆర్యవైశ్యుల్లో ఒక ఆణిముత్యం రోశయ్యని అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎక్కడా ఒక మచ్చ అయినా లేకుండా ఉండటం గొప్ప విషయమన్నారు. నిస్వార్థ రాజకీయ నేతకు నిలువెత్తు నిదర్శమని కొనియాడారు. ఆయనతో కలసి పని చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత ఉమ్మడి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగలిగే సమర్థ నేతగా అప్పటి కాంగ్రెస్ అధిష్టానం భావించి, రోశయ్యను ముఖ్యమంత్రిని చేసిందని గుర్తు చేశారు. పదవుల కోసం ఆయన ఏనాడూ పాకులాడలేదని.. అవే ఆయన వద్దకు నడిచి వచ్చాయని చెప్పారు. అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ.. పదవులకే వన్నె తెచ్చారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులందరినీ ఏకతాటిపై నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రోశయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆర్యవైశ్యులు సంఘ సేవకులు, సేవాతత్పరులుగా పేరుందని, దానిని నిలబెట్టు కోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నారని.. వారి మనోభావాలను దృష్టిలో పెట్టుకునే చింతామణి నాటక ప్రదర్శనను రద్దు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణమూర్తి, కార్యదర్శి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, తవ్వా మోహనరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, అమరజీవి ఫౌండేషన్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్, బొద్దు పండు, కొత్త నరసింహం, మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, ఉపేంద్ర, మండవిల్లి వెంకటరాజు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అలమండ-కొత్తవలస రహదారి బాగు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా నేత డేగల డిమాండ్

విశాలాంధ్ర - జామి : అలమండ నుంచి కొత్తవలస వెళ్ళే రహదారి అత్యంత ప్రమాద కరంగా మారిందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ ఎఐటియుసి జిల్లా నేత డేగల అప్పలరాజు ఆద్వర్యంలో ఆటో యూనియన్ కార్మికులు డిమాండ్ చేసారు. మంగళవారం ఈమేరకు అలమండ జంక్షన్‌లో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా డేగల అప్పలరాజు మాట్లాడుతూ కొత్తవలస వెళ్ళేందుకు వాహనదారులు నరకం అనుభవిస్తున్నారని, నిత్యం ప్రమా దాలు జరుగుతున్నాయని ఆరోపించారు. భారీ గోతుల కారణంగా ఆటోలు వంటి వాహనాలు పూర్తిగా చెడిపోతున్నాయని తెలిపారు. రాస్తారోకో కారణంగా దాదాపు గంట వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది.

అక్రమ మద్యం పట్టి వేత..33 బాటిళ్ళు స్వాధీనం

విశాలాంధ్ర - గరివిడి : పట్టణంలో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో స్థానిక ఎస్ ఐ యల్. దామోదర రావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో ఫెకర్ అతిథి గృహం రోడ్డు లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనికీల్లో భాగంగా 33 వైన్ బాటిళ్లను (33 క్లాసిక్ బ్లూ) పట్టుకున్నట్లు ఎస్ ఐ తెలి పారు. మద్యం తో పాటు ద్విచక్ర వాహనం 1392 వాహనం కూడా పట్టుకున్నామన్నారు. నిందితుడు మామిడిపాక రమేష్ గుర్ల మండలం సదానందపురం గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిపారు .

భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ

విశాలాంధ్ర - భోగాపురం : స్థానిక భవిత కేంద్రంలో ఐ ఇఆర్‌పి రమణరాజు ఆధ్వర్యంలో ఫిజి యో థెరపీ క్యాంపును డాక్టర్ హిమ బిందు నిర్వహించారు. ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి రమణమూర్తి మాట్లా డుతూ మండలంలో ఫిజియోథెరపీ అవసరమైన దివ్యాంగులకు ప్రతి మంగళవారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంప్ భోగాపురం భవిత కేంద్రంలో నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి మంగళవారం జరిగే ఈ ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును దివ్యాంగులు అందరూ వినియోగించు కోవాలని కోరారు.

భవిష్యత్‌కు మేమే గ్యారంటీ

ప్రారంభమైన టీడీపీ బస్సు యాత్ర

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం నియోజక వర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజుతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలో గల ముఖ్యనాయకులు అందరు పాల్గొన్నారు. అశోక బంగ్లా నుండి బయలు దేరిన బస్సు యాత్ర కలెక్టరేట్ జంక్షన్ కు చేరఃకుంది.అక్కడ టిడిపి నేతలు ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయనగరం నియోజక వర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర) గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలో గల ముఖ్యనాయకులు అందరు పాల్గొన్నారు. అశోక బంగ్లా నుండి బయలు దేరిన బస్సు యాత్ర కలెక్టరేట్ జంక్షన్ కు చేరఃకుంది.అక్కడ టిడిపి నేతలు ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి హయాంలో విజయనగరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వర్తమాన పరిస్థితులను నేతలు పరిశీలించారు.రాకోడులోని డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సందర్శించారు.టిడిపి హయాంలో డ్రిప్ ఇరిగేషన్ కు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిందనీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని నాయకులు తెలిపారు.అలాగే జొన్నవలస గ్రామంలో సోలార్ విద్యుత్ పంపుసెట్ల ను పరిశీలించారు.

ప్రజల సంక్షేమానికై కొత్త పథకాలు అమలు : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

విశాలాంధ్ర - జామి : రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి అవసరమైన అనేక కొత్త పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తునే ఉంటుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వెన్నె గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామంలో లబ్ధిదారులకు పలు రకాల ధృవ పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో భాగంగా 11 రకాల ధృవపత్రాల సేవలను అందజేయడం జరుగుతోందన్నారు. చిన్న చిన్న పనులకు సైతం ఆయా కార్యాలయాలకు వెళ్ళ కుండా మీ ఇంటి వద్దనే సేవలను అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ ఇటువంటి సేవలను అందించే ప్రభుత్వాలు లేవన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి భాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం కష్ట పడుతున్నారన్నారు.. ఈశిబిరంలో 102 మందికి కుల, 102 మందికి ఆదాయ, 3సిసిఆర్‌సి, 12 ఆధార్ కరెక్షన్‌లను చేసినట్లుగా తహశీల్దార్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఎస్.అరుణ, జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎఎంసి చైర్మన్ ముత్యాల నాయుడు, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, రాష్ట్ర కార్పోరేషన్ డైరక్టర్ చలుమూరి సత్యారావు, జెసిఎస్ చైర్మన్ ఎస్. చంద్రునాయుడు, స్థానిక సర్పంచ్ జయలక్ష్మి, ఎంపిటిసి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'జగనన్న సురక్ష'

ఎమ్మెల్యే బడ్డుకొండ ఎంపీ బెల్లానా చంద్రశేఖరరావు

విశాలాంధ్ర - డెంకాద : సంక్షేమ పథకాలతో పాటు ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నెల్లిమర్ల శాసనసభ్యులు బడుకొండ అప్పలనాయుడు ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు తెలిపారు. వీరు ఇరువురు మంగళవారం డెంకాడ మండలం మోపాదు గ్రామపంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర రావుహాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల యొక్క సమస్యలు ఉంటే నేరుగా సచివాలయానికి వెళ్లి పరిష్కరించుకోవచ్చని అన్నారు జగనన్న సురక్షలో భాగంగా గ్రామ సచివాలయంలో 11 రకాల సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు మోపాడ పంచాయతీలోని బంగారు రాజుపేట కొండరాజుపేట గ్రామపంచాయతీలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల నుండి లబ్ధిదారులకు 24 కోట్ల 16 లక్షల రూపా యలను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 1246 మందికి ఈ రోజు సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు తెలిపారు రానున్న రోజుల్లో ప్రజలందరూ వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నిలబడి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించాలని మీ వద్దకు ఎంతమంది వచ్చి ఎన్ని రకాలుగా చెప్పిన సంక్షేమ ఫలాల రథసారధిని మళ్లీ అధికారంలో కూర్చో బెట్టాలని కోరారు అనంతరం కొంతమంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మి నాయుడు జడ్పిటిసి బడ్డుకొండ లక్ష్మి గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామ కార్యదర్శి పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం ఎమ్మార్వో పి ఆదిలక్ష్మి ఎంపీడీవో డిడి స్వరూపారని ప్రత్యేక అధికారి జమదగ్ని వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామ పంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన : జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో ఎస్.ఎస్.ఆర్ పేట, గూడెం గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారిది అని ప్రస్తావించారు.అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల అందుకుంటా ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో వాటికి కావలసిన ప్రభుత్వ సేవలు యొక్క పత్రాలను ఉచితంగా వారి ఇంటి ముంగిట అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జగనన్న సురక్ష అనే బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.వారం రోజులుగా గ్రామాలలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలు వివరించి వారికి కావాల్సిన పత్రాలను రిజిస్ట్రేషన్ చేసి నేడు జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమంలో ప్రజల అభ్యర్థించిన ప్రభుత్వ సేవలు యొక్క పత్రాలను అభ్యర్థులకు ఉచితంగా వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వి సూర్యనారాయణ రాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా పశుసంవర్ధక చైర్మన్ బెల్లానా బంగారునాయుడు, వైస్ ఎంపీపీ తిరపతిరావు సర్పంచ్ లక్ష్మణరావు, రెడ్డి శ్రీను, ఎంపీడీవో కళ్యాణి, తాసిల్దార్ సూర్యనారాయణ,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : స్వాతంత్ర్యం కొరకు బ్రిటీషు వారితో పోరాడి ప్రాణాలు వదిలిన అల్లూరి సీతారామరాజు జీవితం స్ఫూర్తిదాయకమని ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి సంధర్భంగా మంగళవారం సాలూరులోని క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ అమాయకులైన గిరిజనులను కూడా పోరాటయోదులుగా తీర్చిదిద్దిన సమరయోదుడు, అతిచిన్న గిరిజన సైన్యంతో బ్రిటీషు వారితో పోరాడి, చిన్నవయస్సులోనే అసువులు బాసిన త్యాగమూర్తి అల్లూరిసీతారాజు జీవిత చరిత్రను మన తరువాతి తరాలకు, యువతకు స్ఫూర్తిగా అందించాలని తెలిపారు.

జాబ్ మేళాకు అనూహ్యస్పందన

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పార్వతీపురంలోని శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో మంగళ వారం నిర్వహించిన మినీ జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించినట్లు జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి యు. సాయి కుమార్ తెలిపారు.ఈమినీ జాబ్ మేళాలో సైట్ స్పెక్ట్రమ్ టెక్నాలజీస్, ఎం ఎస్ ఎన్ లల్యాబ్, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని ఆయన అన్నారు. ఈజాబు డ్రైవుకు 111మంది ఇంటర్వ్యూలకుహాజరుకాగా, వారిలో 37 మంది ఈమూడుకంపెనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న శ్రీవేంకటేశ్వర గవ్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతి రావు మాట్లాడుతూ తమ కళాశాల వేదికగా జాబ్ మేళా నిర్వహించడం ఇది ఎనిమిదోసారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ వారి సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి యూ.సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటిఅవకాశాలని నిరుద్యోగయువత అందిపుచ్చుకుని ఉన్నతశిఖరాలు అదిరోహించాలని కోరారు. ఎంపికైనవారికి ఎంపిక ఉత్తర్వులు ఆయా కంపెనీల ప్రతినిధులు అందజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను త్వతగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాధాన్యత భవనాల నిర్మాణపనులను త్వరితగతిని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వీరఘట్టంమండలం చిట్టిపూడివలసలో నిర్మాణంలో ఉన్న విలేజ్ హెల్త్ సెంటర్, రైతుభరోసాకేంద్రాన్ని, వండవగ్రామంలో నిర్మాణం పూర్తి కావస్తున్న గ్రామ సచివాలయాల భవన నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల మేలుకోరి గడప వద్దకే సేవలు అందించాలన్న దృక్పథంతో అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని నిర్మిస్తున్న భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు నిధుల కొరత లేదని, జరిగిన మేరకు బిల్లుల చెల్లింపు జరుగుతుందని అన్నారు. సిమెంట్ కొరత లేదన్న పరిస్థితి రాకూడదని, అత్యవసర సమయంలో స్థానికంగా సిమెంట్ కొనుగోలు చేసి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన నిర్మాణ సామగ్రిని ముందస్తుగా సిద్ధం చేసుకోనెలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డి.కళ్యాణదుర్గను ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు క్యూరింగ్ పనులపై శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి అయ్యేవిధంగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి, తహశిల్దార్ సత్యనారాయణ, గ్రామసచివాలయం కార్యదర్శులు నల్ల శివ, మణికంఠ,భవానీ శంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో

పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని చినభోగిలి గ్రామస చివాలయంలో మంగళ వారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యాలయంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతకలిగిన ఏఒక్క కుటుంబము కూడా సంక్షేమ పథకాలకు దూరంకాకూడదనే లక్ష్యంతో చేపట్టినదే జగనన్న సురక్ష కార్యక్రమమని తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా 11రకాల ప్రభుత్వ అధికారిక ధృవీకరణ పత్రాలను ప్రజలకు ఉచితంగా అందజేయడం కాకుండా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం వేచి చూస్తున్న సమస్యలకు సహితం ఈ కార్యక్రమం పరిష్కారం చేసి చూపడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు వివిధ ధృవీకరణ పత్రాలను పంపిణీ చేయడం జరిగినది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తపాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, పార్టీ అధ్యక్షులు,తహశీల్దార్, ప్రోగ్రాం స్పెషల్ అధికారి, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, మండల మరియు స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు. మండలములో రెండు టీముల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రసాద్ తెలిపారు.

ఘనంగా అల్లూరిసీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ



విశాలాంధ్ర - సీతంపేట : మండల కేంద్రంలో సాయుధ పోరాట యోధుడు, మన్యం విప్లవ వీరుడు "శ్రీ అల్లూరి. సీతారామరాజు " విగ్రహ ప్రారంభోత్సవ కార్య క్రమంలో మాజీ డిప్యూటీ సీఎం కృష్ణదాస్ మరియు పాలకొండ ఎమ్మెల్యే కళావతి పాల్గొని ఘనంగా ఆవిష్కరించారు. అల్లూరి.సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం వారికి జీవన విధానంలో మార్పు తేవడం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు గారు అని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఒక జిల్లా కు అల్లూరి సీతారామరాజు జిల్లా అని పేరు పెట్టడం జరిగింది అని అన్నారు. ఎమ్మెల్యే కళావతి గ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో రాష్ట్రం కోసం దేశం కోసం పోరాడిన వీరుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరు అని అన్నారు. అందరి హృదయాల్లో ఇంకా జీవించే ఉన్నారని అన్నారు. అల్లూరి సీతారామరాజు అంటే ఒక మనిషి కాదు, సమ్మోహన శక్తి, పోరాటాల స్ఫూర్తి, తెలుగోడి కీర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కల్పనాకుమారి, ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి ఎస్ లక్ష్మి, సర్పంచ్ కళావతి, జేఏసీ రాష్ట్ర నాయకులు బిడ్డిక తేజేశ్వరరావు, పాలకొండ వైసీపీ కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, కడగళ్ల వెంకటరమణ, ఎన్ శ్రీనివాసరావు, బాసూ రూ కాంతారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి విప్లవ, దేశభక్తి భావజాలాన్ని ప్రతి యువత అలవర్చుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు

విశాలాంధ్ర - బెలగాం : చిన్న వయసులో విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ఆ భావజాలాన్ని నేటి యువత అలవర్చుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్దగల అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు దేశ పరిస్థితులను అధ్యయనం చేసి అనేక ప్రదేశాల్లో తిరిగి ప్రజలు పడుతున్న కష్టాలను ఆకలింపు చేసుకుని ముఖ్యంగా గిరిజనులు పడుతున్న కష్టాలు గిరిజనులపై బ్రిటిష్ ముష్కరలు చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటిష్ వారిని గడగడ లాడించారని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోవాలని పోలీస్ స్టేషన్లను ముట్టడించి మెరుపు దాడి చేయడం అల్లూరి సీతారామరాజుకే చెల్లిందన్నారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను నేటి యువత కొనసాగించాలని పిలుపు నిచ్చారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపినాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అల్లూరి సీతారామరాజు దేశభక్తి చైతన్యం కలిగి గిరిజనుల కోసం పోరాటం చేశాడని అటువంటి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని నేటి యువత విద్యార్థులు పాలకుల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. అలాగే జూలై 6వ తేదీన జరిగే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలనీ నిరుద్యోగ యువతను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సమితి సభ్యులు మండంగి గోపాల్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధక్షులు సింహాద్రి కిరణ్, జి. చందు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సేవలను వినియోగించుకోవాలి



విశాలాంధ్రం - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండ లంలో చప్ప బుచ్చింపేట గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ చప్ప సూర్యనారాయణ గారు ఆధ్వ ర్యంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మక్కువ జడ్పిటిసి సభ్యులు గౌరవ శ్రీ మావూడి శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ ఈరోజు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితముగా అంది స్తున్న ఈ 11 రకాల సేవలను గత ప్రభుత్వంలో అయితే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ రోజులు తరబడి తిరిగిన అధికారులు అందుబాటులో లేక ఈ పనులు అయ్యేవి కావు నేడు జగనన్న పాలనలో ప్రజలు దరఖాస్తు పెట్టిన వెంటనే సంబంధిత పత్రాలు అందజేయడం జరుగుతుంది కనుక ప్రజలు అందరూ రాబోయే కాలంలో జగనన్న ప్రభుత్వానికిఅండగా ఉండాలని ఆయన కోరారు అనంతరం కొన్ని ధ్రువపత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు మరియు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ మండల స్థాయి అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ మాదిరిగా సాగు సాయం

ఎకరాకు పది వేలు ఇవ్వాలి



విశాలాంధ్ర - పాలకొండ : వ్యవసాయ రంగం రోజురోజుకీ సంక్షోభంలోకి నెట్టబడుతుందని, వ్యవసాయం గిట్టుబాటు కాక పెట్టిన పెట్టుబడి రాక చివరికి అప్పులు పాలై ఆత్మాభిమానాన్ని చంపుకోలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఎంతైనా ఉందని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వాలకు ఉందన్నారు. బుధవారం నుండి ఐదు రోజులపాటు పార్వతీపురం మన్యం జిల్లాలో జీపు జాత ప్రారంభోత్సవ కార్యక్రమం భామిని మండలం పరమ గ్రామం నుండి ప్రారంభ మవుతుందని ఆకార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ వీరఘట్టం మండలం చలివేంద్రి గ్రామంలో రైతుల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు భరోసా పేరుతో రూ.13500/-రైతులకు అందిస్తుండగ, ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మేనిపెస్టోలో రైతులకు రూ 20,000/- ఇస్తామని ప్రకటించారు. వాస్తవానికి రైతుల ఓట్ల కోసమే తప్ప వ్యవసాయాన్ని, రైతుని కాపాడాలనే చిత్త శుద్ధి ఉంటే మన పక్క రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఇస్తున్నట్లు ఎకరాకు సాగు సాయం 10,000 ఇవ్వాలి.కేరళ తరహా రుణ ఉపసంహన పథకం అమలు చేయాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలనే అంశాలను రైతులకు కాస్త కుస్తో ఆదుకుంటాయని అప్పల నాయుడు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా జీపు జాత రేపు భామిని మండలంలో ప్రారంభమై ఆరో తేదీన పాలకొండ వీరఘట్టాం మండలంలో ప్రచారం జరుగుతుందని, ఈనెల తొమ్మిదో తేదీ వరకు జిల్లా అంతటా ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విరివిగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి బొత్స గౌర్నాయుడు, గ్రామ నాయకులు అన్నం నాయుడు,శ్రీనివాస రావు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతిరహిత పాలన : ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అవినీతి, లంచగొండితనం లేకుండా ప్రభుత్వ సేవలు, పథకాలు అందిస్తున్న రాష్ట్రం బహుశా దేశంలోనే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కటే అంటూ గర్వంగా చెప్పగలుగు తున్నామని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వపరంగా ఏ సేవలకూ ఒక్క రూపాయి కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన అవసరం రాలేదని, మున్ముందు కూడా రాదని స్పష్టం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేసే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. నగరంలోని 4, 6 డివిజన్లతో పాటు.. మండలంలోని కొండకరకాం సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కింద గుర్తించిన లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధ్రువపత్రాలు కావాలన్నా, వివిధ పథకాలు పొందాలన్నా కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని.. లంచమిస్తే గానీ పని జరిగేది కాదని, ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతిరహితంగా ఇంటి ముంగిటకే సేవలు అందుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి పనికీ, పథకానికీ ఒక్కో ధర నిర్ణయించే వారని, హెూటల్‌లో ధరల పట్టికలో బోర్డులు పెట్టేసేవారని విమర్శించారు. ప్రజలు ఏ విషయంలోనూ ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పాలన సాగిస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్న వారు ఏ కారణంతోనైనా పథకాలకు దూరం కాకూడదన్న సదుద్దేశంతో జగనన్న సురక్ష ద్వారా అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని, టోకెన్లు ఇస్తున్నారని తెలిపారు. అటువంటి వారికి ఉచితంగానే వివిధ ధ్రువపత్రాలు మంజూరు చేసి, పథకాలు పొందేందుకు వీలు కల్పిస్తున్నారని చెప్పారు. ఇంకా ఎవరైనా పథకాల లబ్ధికి దూరమైతే వెంటనే సంబంధిత ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయయాదవ్, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్‌ఛార్జిలు ఎస్.బంగారు నాయుడు, ముచ్చు శ్రీను యాదవ్, బోడసింగి ఈశ్వరరావు, కార్పొరేటర్లు ఆల్తి సత్యకుమారి, పి.మాలతి, జి.మురళి, మారోజు శ్రీను, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు జమ్ము శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, ఎంపీటీసీ సభ్యులు భోగాపురపు, సర్పంచ్ రమ్య, ప్రత్యేకాధికారి అరుణకుమారి, ఈవోపీఆర్‌డీ డి.తిరుపతి నాయుడు, వ్యవ సాయాధికారి మోపాడ ఉమామహేశ్వర నాయుడు, హెచ్‌డీటీ కోటేశ్వరుడు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

బూర్జలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బూర్జ గ్రామంలో బూర్జ ఆయుర్వేద వైద్యులు తెర్లి హేమాక్షి ఆద్వర్యంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో బాగంగా పలువురుని పరిశీలించి మందులు అందజేసినట్లు తెలిపారు. దీంతోపాటు ఆయుర్వేద వైద్య చిట్కాలు, యోగా గూర్చి అవగాహణ కల్పించారు. గ్రామంలో ఆశాకార్యకర్తలకు ఆయుష్ విభాగం గూర్చి అవగాహణ కల్పించారు.

ప్రతిభావంతులకు అభినందనలు

విశాలాంధ్ర - డెంకాడ : జాతీ య యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర నెహ్రు యువ కేంద్ర విజయనగరం విభాగం వారు యువ ఉత్సవ్ 2023 ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి అర్హత నిమిత్తం డిక్లమేషన్, యంగ్ ఆర్టిస్ట్, యంగ్ రైటర్, ఫోటోగ్రఫీ మరియు కల్చరల్ విభాగాలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంవిజిఆర్ కళాశాల విద్యార్థులు యంగ్ రైటర్ విభాగంలో ఎల్లపు కావ్య మరియు ఫోటోగ్రఫీ విభాగాలలో బి.శివ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఎంవిజిఆర్ కళాశాల డైరెక్టర్ పి.సీతారామరాజు, ప్రిన్సిపాల్ ఇంచార్జి వైఎంసి శేఖర్, డీన్ అఫ్ స్టూడెంట్స్ ఎస్ మోహన్ కుమార్ గారు, ఐ క్యూ ఏ సి కన్వీనర్ వి నగేష్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. షణ్ముఖ రావు మరియు సిబ్బంది విజేతలను అభినందించారు.

ఓటర్ల సమ్మరీ రివిజన్‌పై పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నేడు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఓటర్ల స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుదర్శన దొర శృంగవరపుకోట తహశీల్దారు కార్యాలయములో బుధవారం ఉదయం 11గంటలకు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

సీజ్ చేసిన రేషన్ బియ్యం వేలం

విశాలాంధ్ర - భోగాపురం : వివిధ కేసులలో పట్టుబడి సీజ్ చేయబడిన 79 .07 క్వింటాల రేషన్ బియ్యంను భోగాపురం తహసీల్దార్ ఆధ్వర్యంలో భోగాపురం ఎం ఎల్ ఎస్ పాయింట్ లో బహిరంగ వేలం నిర్వహించారు. వేలం లో అత్యధికంగా కేజీ 31 రూపాయలకు చీపురుపల్లికు చెందిన మన్నేల రాము సదరు బియ్యంవేలం పాటను దక్కించుకున్నారని, జాయింటు కలక్టరు ఉత్తర్వులు వచ్చిన తరవాత బియ్యం అతనికి అప్పగిస్తామని సి హెచ్ డి టి మురళి తెలిపారు. ఈ వేలం పాటలో భోగాపురం ,డెంకాడ, రాజాం, సి. హెచ్‌డిటిలు, భోగాపురం గోడౌన్ ఇంచార్జి పాల్గొన్నారు.

ఒంపల్లి ఎంపీటీసీ సభ్యుడు మృతి

విశాలాంధ్ర - బొండపల్లి : మండలంలోని ఒంపల్లి ఎంపిటిసి సభ్యుడు లండ సత్యనారాయణ (44) మంగళవారం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించారు. సత్యనారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో భాద పడుతున్నాడు. మృతి చెందిన సత్యనారాయణకు భార్య, కుమార్తె ఉన్నారు.చిన్న వయసులో సత్యనారాయణ మృతి చెందడంతో ఒంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

వై.ఎస్.ఆర్.పార్టీ వాణిజ్య విభాగానికి అధ్యక్ష, కార్యదర్శులు నియామకం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా బొద్దు వెంకటేశ్వర రావు (బొద్దు పండు) కార్యదర్శిగా విజ్జపు వెంకట శ్రీనివాస రావులను నియ మిస్తున్నటు శాసనసభ ఉపసభాపతి, శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ కోలగట్ల మాట్లాడుతూ స్వర్గీయ రోశయ్య నిస్వార్ధంగా రాజకీయాల్లో పనిచేశారని, ఆర్థికశాఖ మంత్రిగా 7 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయన సొంతమని, తమిళనాడు గవర్నర్‌గా, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలు అందించారని చెప్పారు. ఆర్యవైశ్యలు రాజకీయాలలో చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవలు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, ఊటీ,మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, ఉపేంద్ర, ఆలవెల్లి శేఖర్,కందుల సంతోష్, గుంపిన నారాయణరావు, తవ్వా మోహనరావు, డిమ్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం జగన్

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - వేపాడ : సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సింగరాయి గ్రామంలో రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాలను మంగళవారం ఎమ్మెల్యే కడుబండిశ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీ రాయవరపు రాజీవ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళులా భావించి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంను జనరంజకంగా నడిపించిన గ్రామ సర్పంచ్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు,కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఎస్ అప్పారావు, ఏఎంసి చైర్ పర్సన్ మూకల కస్తూరి,పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరపల సత్యనారాయణ, నెడ్ క్యాప్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి,మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ,మండల తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ పట్నాయక్, మండల వ్యవసాయాధికారి సీబి యశ్వంతరావు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు దుల్ల లక్ష్మి, వంటాకు రాములమ్మ, కర్రి యశోద, గొంప వేమన రాము, కోలా సతీష్, ఎంపీటీసీలు టీ.వీ రమణ, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - మెంటాడ : సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష పథకం అని సాలూరు ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పీడికి రాజన్న దొర అన్నారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా మంగళవారం మెంటాడ మండలంలో స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన 11 సమస్యలను తక్షణం పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు, రేషన్ కార్డులు వంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు నిత్యం తమ పరిధిలో ఉన్న ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పథకాలను వారికి వివరించి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు . కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమ రావు, ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు, దుర్గ, కనిమెరక త్రినాథ, రత్నాకర్ నాయుడు, స్థానిక సర్పంచ్ రేగిడి రాంబాబు, స్థానిక ఎంపీటీసీ పతివాడ కుమారి, తాసిల్దార్ రామకృష్ణ, ఐకెపి ఏపీవో దేవుడు బాబు, ఉపాధి ఏపీవో సురప్పుడు తదితరులు పాల్గొన్నారు.

బీజామృతం తయారీపై అవగాహన

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బొద్దాం (సిఎస్ఏ) సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో కే.జీ.పూడి, సారవాని పాలెం,పీ.కే.ఆర్ పురం,ఎస్.కె.ఎస్.ఆర్ పురం తదితర గ్రామాల్లో రైతులతో సామూహిక సమావేశాలు నిర్వహించి ఖరీఫ్ వరి సాగుపై అవగాహన కల్పించినట్లు సిఎస్ఏ చైర్మన్ వెంకటరావు తెలిపారు.ఖరీఫ్ సాగులో భూసార యాజమాన్యం, అలాగే ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి వరి సాగుపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం పీఎండీఎస్ వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించామన్నారు. అలాగే వరి విత్తనాలను బీజామృతం తయారీ,వినియోగంపై అవగాహన కల్పించారు. విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేయాలని తద్వారా వేరు కుళ్ళు తెగులు, నివారించుకోవచ్చునని, అలాగే కాండం తొలిచే పురుగును అరికట్టవచ్చునన్నారు. ముఖ్యంగా విత్తన శుద్ధికి బీజామృతం వినియోగం వలన ఆరోగ్యకర అధిక దిగుబడును పొందవచ్చునని రైతులకు వివరించారు.సి.సి స్వామి, పి.జి.ఎస్ అనూష, ఎల్-2కృష్ణ, ఐసిఆర్పీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆకలితో ఏ కుటుంబం అలమటించ రాదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యన్నారాయణ మూర్తి అన్నారు. సంఘం కార్యాలయంలో 108 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారులు మాటూరు మురళీకృష్ణ, నూకరత్నం పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మురళికృష్ణ మాట్లాడుతూ సమాజాసేవలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా సంఘంకు రూ 10 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, ఉపేంద్ర, కందుల సంతోష్, గుంపిన నారాయణరావు, గూడూరు నరసింగరావు, ఏ.వి.ఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో గల చల్లాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాలను ఎంపీడీవో ఎం.రత్నం మంగళవారం నాడు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాలు పిల్లలకు రోజువారి పెడుతున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మంగళవారం నాడు విద్యార్థులకు వండించిన పులిహోర కోడిగుడ్డు టమాట చెట్నీ పరిశీలించారు. వంటలను పరిశీలించిన ఎంపీడీవో రత్నం సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం రికార్డులను పరిశీలించారు పాఠశాలలు ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని సిబ్బందిని ప్రశ్నించగా 14 మంది విద్యార్థులు హాజరవుతున్నారని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రత్నం మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులు భోజనం పెట్టాలని రుచికరంగా వంటలు ఉండాలని నిర్వాహలకు సూచించారు. సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని కోరారు ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులకు నాగేశ్వరరావు పల్లె కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

గ్రామీణ విత్తనోత్పత్తిని పరిశీలించిన ఏఓ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఎగోటీవలస గ్రామంలో రైతులుతో కలసి (గ్రామీణ విత్తనోత్పత్తి) నారుమడిని మండల వ్యవసాయాధికారి ఎస్.అవినాష్ మంగళవారం సందర్శన చేశారు. వరి నారుమాడులలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, విఏఏ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక పశు వైద్య కళాశాల నందు జూలై 6 వ తారీఖున పెంపుడు శునకాలకు ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయబడునని దీనిని ఈ ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్య కళాశాల డీన్ మక్కిన శ్రీనివాస్ ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినము సందర్భంగా గరివిడి పశువైద్య కళాశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఉదయం 10 గంటల నుంచి ఉచితముగా వేయటంతో పాటు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించు వ్యాధుల నివారణ మార్గములపై పశు వైద్య శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు నిర్వహించటము జరుగుతున్నది, కావున పెంపుడు శునక పెంపకం దారులు మరియు పశుపోషకులు ఈ అవకాశము వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి టీకాలు వేయాల్సిందే

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.అచ్యుత కుమారి

విశాలాంధ్ర - జామి : పిహెచ్‌సి పరిదిలోని అర్హులైన ప్రతీ ఒక్క వ్యక్తికి టీకాలను తప్పని సరిగా వేయాల్సిందేనని జిల్లా వ్యాధినిరోదక టీకాల అధికారిణి డా. రెడ్డి అచ్యుత కుమారి సూచించారు. మంగళవారం ఆమె జామి మండల పరిదిలో ఉన్న అలమండ, జామి పిహెచ్‌సిలను అకస్మికంగా తనిఖీ చేసారు. ఆశా డేలను నిర్వహిస్తున్న సందర్భంగా ఆశాలతోనూ, ఎఎన్ఎం, ఇతర సిబ్బందితోనూ ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాలు అందించిన తరువాత వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఆశాలు తమ యాప్‌లను రోజూ వినియోగించాలన్నారు. అర్హులైన గర్భిణీలు, చిన్నారులకు టీకాలు అందించడంతో ఆశాలు క్రియా శీలక పాత్ర పోషించాలన్నారు. ఆశాలు తమ మొబైల్ ఫోన్‌లలో తలెల్తే సాంకేతిక సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలమండలో పిహెచ్‌సి వైద్యా ధికారిణి డా. కెవిఎస్ పద్మావతి, జామిలో వైద్యాధికారులు డా. సామ్రాజ్య లక్ష్మి. డా.వనజతోపాటు డా. ఎన్.శృతి, హెచ్ఇ అనిల్ ప్రేమ్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జులై 6 న భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రాం 37వ వర్ధంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మంగళవారం పట్టణంలో 1 వ డివిజన్ అయ్యప్ప నగర్‌లో మాతా రమాబాయి జై భీమ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు అంబేద్కర్ అందరి వాడు సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేది న భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రాం 37 వ వర్ధంతి కార్యక్రమం కు సంబంధించిన కరపత్రం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు బొంగ భానుమూర్తి, మల్లాన స్వాతి విడుదల చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ జగ్జీవన్ రాం 37 వ వర్ధంతి కార్యక్రమం ను మాతా రమా బాయి జై భీమ్ చారిటబుల్ ట్రస్ట్, అయ్యప్పనగర్ లో జులై 6 వ తేదీ గురు వారం సాయంత్రం 5 గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన ఆయన. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకర్ణాల పట్టణ ఉపాధ్యక్షులు బి.మధు, సతీష్, శివ, లావణ్య పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాది పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : డెంగ్యూ వ్యాధి పై పూర్తి అవగాహన కలిగివుండాలని మలేరియా, ఫైలేరియా ఉప సంచాలకులు టి. రామనాథం తెలిపారు. ఈ నెల 1 నుండి 31 వరకు జరిగే జాతీయ డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని పార్వతీపురం పురపాలక శాఖ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ ని నాలుగు రోడ్ల కూడలి వరకూ డెంగ్యూ వ్యాధిపై స్లొగన్స్ తో భారీ ర్యాలీని నిర్వహించారు. సందర్భంగా సంయుక్త సంచాలకులు టి. రామనాథం మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి చాలా ప్రాణాపాయంతో కూడుకొన్న వెక్టర్ వల్ల సంక్రమించే వ్యాధని తెలిపారు. ఈ వైరస్ వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్, జ్వరానికి సంబంధించినదని, డెంగ్యూ వైరస్ ఏడిస్ దోమ కుట్టడం ద్వారా ఈ జ్వరం వ్యాపిస్తుందని వివరించారు. డెంగ్యూ ఫీవర్ వ్యాపించిన ఆరు రోజుల తర్వాత దాని లక్షణాలు కనిపిస్తాయన్నారు. తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పి, కండరాల నొప్పి, వికారం, అలసిపోవడం, జ్వరం, వాంతులు 5 రోజులు తరవాత చర్మంపై దద్దుర్లు కలుగుతాయని పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండాలంటే ఇంటి చుట్టూ పక్కల ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు.ఇంట్లో ఉన్న ట్యాంక్, బారెల్, డ్రమ్ముల్లో నీటిని తప్పనిసరిగా శుభ్రం గా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏడిస్ దోమలు పగటిపూట కూడతాయని, కాబట్టి పిల్లలు, వృద్ధులు, మధ్యాహ్నం విశ్రాంతి తీసుకునే మహిళలు దోమ తెరలు ఉపయోగించాలని సూచించారు. డెంగ్యూ సోకినా వ్యాధిగ్రస్తులు వెంటనే ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డా. జి వెంకట రమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. టి. జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

అర్హులకు మేలు చేసేందుకే 'జగనన్న సురక్ష' : ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పథకాలు అందకుండా ఎక్కడైనా మిగిలి ఉన్న అర్హులకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం, వీరనారాయణం, వెంకటరమణపేట సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి ఆయా సమావేశాల్లో మాట్లాడుతూ రేషన్ కార్డులు, పెన్షన్లు గతంలో అర్హులకు అందని ద్రాక్షలా ఉండేవని, అలాంటిది వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఎక్కడా లంచాలు, వివక్షకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తూ, వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే జగనన్న సురక్ష ఉద్దేశ్యమన్నారు. అర్హత ఉండి చిన్న చిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూర్చడమే ముఖ్యమంత్రి చేపట్టిన ఈ పథకం ఉద్దేశ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వేంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ సాధు బాబు, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, మండల జే.సి ఎస్ ఇంచార్జ్ సతీష్, వీరనారాయణం సర్పంచ్ మమ్ములూరి సరోజినీ, ఎంపిటిసి బొజంకి వెంకటలక్ష్మీ, వైస్ సర్పంచ్, మెరపల పురుషోత్తం నాయుడు, వెంకటరమణపేట సర్పంచ్ మంచిన శివ కోటీ, ఎంపిటిసి రామచంద్రుడు, నాయకులు సత్యనారాయణ, సత్యవతి, సచివాలయం కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు తదతరులు పాల్గొన్నారు.

కోనూరులో 'జగనన్న సురక్ష' కార్యక్రమం

విశాలాంధ్ర - గరివిడి : మండలం లో కోనూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మండల నాయకులు పార్టీ అధ్యక్షులు మీసాల విశ్వేశ్వరరావురావు, జడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాస రావు వైస్ ఎంపీపీలు గుడివాడ శ్రీరాములు నాయుడు, జి.రామకృష్ణ రాజు, చైర్మన్ ఎలకల అప్పలనాయుడు, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, గ్రామ సర్పంచ్ బూడి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి వివిధ ధ్రువీకరణ పత్రాలు గురించి 875 దరఖాస్తులు రాగా 714 ధ్రువీకరణ పత్రాలు ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు మిగిలిన పత్రాలను కాల పరిమితికి లోబడి మంజూరు చేసి వాలంటీర్ ద్వారా ఇంటి వద్దకే పంపిస్తామని అధికారులు నాయకులు తెలియజేశారు. వైస్ ఎంపీపీ రామకృష్ణ రాజు గారు మాట్లాడుతూ లిజగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారంలి.. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలి పోకూడదన్న ఉద్దేశంతో, ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిన జగనన్న ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీ మీసాల శ్రీనివాసరావు గారు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామ ఉపసర్పంచ్ బొమ్మలాట పద్మ, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బూడి సీతారాములు సచివాలయం కన్వీనర్లు మీసాలు అక్క నాయుడు గడి అప్పలనాయుడు, గ్రామ వార్డు మెంబర్స్ గృహసారధిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు వంగర ఆశాలు సంఘీభావం

విశాలాంధ్ర - వంగర : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరు కేక మహా పాదయాత్రకు వంగర మండలం ఆశా వర్కర్లు సంఘీభావం తెలిపారు. మంగళవారం నాడు వంగరలో సంఘీ బావ నిధిని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్,రామ్మూర్తినాయుడుకి ఆశాకార్యకర్త నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరు తుందన్నారు. ఇంతటి బహుళ సార్థక ప్రాజెక్టు మన రాష్ట్రానికే తలమానికమని, రాష్ట్ర విభజన సందర్భంగా సాగు సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వార ఉపయోగపడుతుందని, మన రాష్ట్రానికి జీవనాడిగా పిలవబడుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం తక్షణమే పునరావాసం పరిహారం చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నేటికీ ప్రాజెక్టు పూర్తి చేయకపోగా నిర్వాసితులకు కనీసం పునరావాసనికి ఇవ్వకపోతే ఎప్పటికీ ప్రాజెక్టు పూర్తవుతుందని తీవ్రంగా విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ చేస్తున్న పాదయాత్రకి ప్రజలందరూ సంఘీభావం తెలిపి పోరాటానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా లీడర్లు వెంకటలక్ష్మి, రూపవతి, జయమ్మ, తులసి, రుక్మిణి, గౌరమ్మ, సన్యాసమ్మ పాల్గొన్నారు.

"టెన్జింగ్ నార్గే నేషనల్ అడ్వంచర్ అవార్డు" కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - బెలగాం : భారత యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ 2022 సంవత్సరానికి గాను "టెన్జింగ్ నార్గే నేషనల్ అడ్వంచర్ అవార్డు" కు ఎంపిక నిమిత్తం దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని యువజన సర్వీసుల శాఖ, కమీషనర్ విజయవాడ తెలియజేసి యున్నారని విజయనగరం సెట్విజ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. రామగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కొరకు దరఖాస్తు చేయదలచుకున్న అభ్యర్థులు సం. 2020, 2021, 2022 లలో (మూడు సంవత్సరాలు) భూమి, సముద్రం, గాలిపై వారు సాధించిన సాహసకృత్యాలలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సాహస క్రీడలలో తమని తాము అంకితం చేసుకుని నైపుణ్యాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యం కింద ఈ అవార్డును ప్రతీ సంవత్సరం రాష్ట్రపతి చేతుల మీదుగా బహుకరిస్తారని, అవార్డు గ్రహీతలకు టెన్జింగ్ నార్గే కాంస్య విగ్రహంతో పాటు ప్రశంసాపత్రం, రూ.15.00 లక్షలు నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు. ఈ అవార్డు కోసం వెబ్ సైట %http://awards.gov.in% ద్వారా పై రంగాలలో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులు ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9849913080 ఫోన్ నంబరును కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చని తెలిపారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - డెంకాడ : మండలంలోని మోపాడ సచివాలయం లో మంగళవారం ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు 21.80 రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుకు సంబంధించినఅన్ని కార్యక్రమాలను రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసి రైతులకు భరోసా కేంద్రం ద్వారా సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చేయటానికి మన ముఖ్యమంత్రి వర్యులు చేపట్టిన బృహత్కర కార్యమే కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి.నిర్మల ఎమ్మార్వో వి.ఆదిలక్ష్మి ఎంపీడీవో డిడి స్వరూప రాణి డెంకాడ మండల పరిషత్ అధ్యక్షులు బంటుపల్లి వాసుదేవరావు, జడ్పీటీసీ బడ్డుకొండ లక్ష్మీ, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు అధ్యక్షులు కనక సింహాచలం స్థానిక సర్పంచ్ ప్రతినిధి బడ్డుకొండ రమేష్, వైస్ ప్రెసిడెంట్ చిన్ని, రాష్ట్ర డైరెక్టర్లు పాల్గొన్నారు.

నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తా

అచ్చంనాయుడుని కలిసిన యువనేత గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ శ్రేయస్సు కోసం పనిచేస్తానని టీడీపీ నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడిని మండల పార్టీ నాయకులతో కలిసి క్రిష్ణ టెక్కలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ..టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినందుకు అచ్చంనాయుడికి ముందుగా దన్యవాదాలు తెలియజేసారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చెయ్యకుండా పార్టీ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఎస్.కోట నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ఇందుకు మరింత కృషి చేయాలనీ క్రిష్ణకు అచ్చంనాయుడు సూచించారు. ఇక పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నారంటూ అభినందించారు. ఇక నుండి పార్టీ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో మరింత ముమ్మరంగా చేపట్టాలని, భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ వెంట వేపాడ మండలం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, టీడీపీ మండల పార్టీ కొత్తవలస అధ్యక్షుడు గోరపల్లి రాము, జామి మండల నాయకులు రెడ్డి పైడిబాబు, జామి మండల మాజీ జెడ్పీటీసీ బండారు పెదబాబు తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు అధిక పింఛన్

జిల్లా ప్రజా రవాణా అధికారి సుధాకర్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆర్టీసీ ఉద్యోగులకు అధిక పింఛన్ పథకం వర్తిస్తుందని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త వరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. మూడో విడతగా ఈనెల 11 వరకు నమోదు చేసుకొనే అవకాశం ఉందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 1081 మంది ఉద్యోగులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.పాలకొండ డిపోలో 403 మంది, పార్వతీపురం డిపో 369 మంది, సాలూరు డిపో లో 294 మంది ఈ పథకానికి అర్హులన్నారు.

అల్లూరి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - పార్వతీపురం : మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత అన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో అల్లూరి 125వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతిని రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిందన్నారు. విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించిన అల్లూరి సీతా రామరాజు మన్యం ప్రాంతంలో అమాయకులైన గిరిజనులపై బ్రిటీషు అధికారులు సాగిస్తున్న దురాగతాలను, దమనకాండను చూసి చలించి, గిరిజనులలో ధైర్యాన్ని నింపి బ్రిటీషువారికి వ్యతిరేకంగా పోరాడటానికి దళాన్ని తయారుచేసి, తక్కువ వనరులతో ఎంతో బలమైన బ్రిటీషు సైన్యాన్ని ఎదిరించిన ధీశాలని తెలిపారు. చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయే మహెూన్నత వ్యక్తని కొనియాడారు. ఆయన పేరున జిల్లాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బ్రిటిష్ వారిని గడ గడ లాడించిన అల్లూరి సీతారామరాజు ఉద్యమాన్ని, పోరాట పటిమ గొప్పదన్నారు. అల్లూరినీ ఆదర్శంగా తీసుకొని ప్రతీఉద్యోగి కష్టపడే తత్వం అలవర్చుకోవాలని కోరారు. ఆయన జీవితాన్ని ఏఓ జి.చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది బి.నాగరాజు, సునీత, డి.సుష్మా పట్నాయక్, ఆదిలక్ష్మి, విజయ కుమార్, మంగమ్మలు పాల్గొన్నారు.

పార్వతీపురం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశంకోసం, ప్రజల కోసం పనిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారంనాడు జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అల్లూరి సీతారామరాజు 125వజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిని, జిల్లా ప్రజలనుద్దేశించి జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిందన్నారు. 1897 సంవత్సరం జూలై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించిన అల్లూరి సీతారామరాజు కుటుంబ పరిస్థితుల రీత్యా వివిధపట్టణాలలో విద్యాభ్యాసం చేసారన్నారు. దేశయాత్రలోభాగంగా దేశంలోని వివిధ ప్రదేశాలను సందర్శించిన ఆయన మన్యంలోఅమాయకులైన గిరిజనులపై బ్రిటీషుఅధికారులు సాగిస్తున్న దురాగతాలను, దమన కాండను చూసి చలించిపోయారని తెలిపారు. గిరిజనులలో ధైర్యాన్ని నింపి బ్రిటీషువారికి వ్యతిరేకంగా పోరాడటానికి దళాన్ని తయారుచేసి, తక్కువ వనరులతో ఎంతో బలమైన బ్రిటీషు సైన్యాన్ని ఎదిరించిన ధీశాలి అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. అసంబద్ధమైన బ్రిటీషు చట్టాలకు వ్యతిరేకంగా, అమాయకులైన గిరిజనుల హక్కుల కోసం పోరాటం జరిపిన, గిరిజనుల జీవితాలలో మార్పుకోసం పాటుపడిన అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవచేయాలని కలెక్టరు తెలిపారు. గిరిజనులు ఎక్కువగా గల మన జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు, వారి జీవితాలలో మార్పులు తీసురావడానికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంటులు శ్రీరామ్మూర్తి, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవరపుకోట : మన్యంవీరుడు, విప్లవజ్యోతి దివంగత అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మంగళవారంఎస్.కోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటీషు సైన్యాన్ని గడ గడలాడించి చివరకు అసువులు బాసారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, వార్డు మెంబర్ సూరిబాబు, మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, నాయకులు రమేష్, సతీష్, మోపాడ శ్రీను, అర్జున్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

జామి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పరిపాలన అధికారి విశ్వనాథ నరసింహ%శీ% ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి అని అతను చేసిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ శిరికి నటరాజ్ విజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జ్యోత్స్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పూసపాటిరేగ : అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగ పూసపాటి రాగ మెయిన్ రోడ్ లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి స్థానిక ఉప మండల అధ్యక్షుడు చంటి రాజు పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు త్యాగనిరతి నేటి సమాజానికి ఎంతగానో అవసరమని అతని స్ఫూర్తితో యువత మరింత పటిష్టంగా తయారవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానికులు అల్లూరి వంశస్థులు. రాజులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : స్వర్గస్థులైన మహనీయుల త్యాగాలు, వారి జీవిత చరిత్రలను నేటి తరం వారు తెలుసుకొని స్ఫూర్తి పొందడానికే వారి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పారు. తెలుగు వారందరి హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు జిల్లా యంత్రాంగం, అల్లూరి సేవా సమితి ఆధ్వర్యంలో దాసన్నపేట రింగు రోడ్డులోని అల్లూరి కూడలి వద్ద మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్, మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు తదితరులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి స్పీకర్ జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి నిలిచి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అల్లూరి అని పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో సమరయోధులు వేర్వేరు పద్ధతుల్లో పోరాటాలు చేశారని, అల్లూరి కూడా సాయుధ పద్ధతుల్లో బ్రిటిష్ వారిని ఎదురొడ్డి వారికి సవాల్‌గా నిలిచారని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో ఎందరో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో అతిపెద్ద అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ జగన్‌దేనని చెప్పారు. ఎందరో సమరయోధుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య ఫలాలను సమాజంలో అన్ని వర్గాలకు సమానంగా అందజేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే అందరికీ విద్య, వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. అవినీతి, లంచగొండతనానికి తావులేని విధంగా పారదర్శకంగా కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. నగరంలో దాసన్నపేట రింగురోడ్డులో అల్లూరి విగ్రహం ఏర్పాటుచేసి కూడలికి ఆయన పేరిట నామకరణం చేయాలని కోరిన మీదట గత ఏడాది అల్లూరి కూడలిగా నామకరణం చేశామన్నారు. గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ నగదు పారితోషికాలు అందజేసేందుకు అల్లూరి సేవా సమితి ముందుకు రావడంపై అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలను పేదల కోసం చేపట్టాలని కోరారు. విగ్రహం ఏర్పాటు చేసిన కూడలిని శాశ్వతంగా నిర్వహణ చేపట్టేందుకు వచ్చిన పోర్టు సిటీ స్కూల్ యాజమాన్యాన్ని, స్కూల్ ఛైర్మన్ కె.ఏ.ఆర్.రాజు(శివ) ను అభినందించారు. అల్లూరి సేవాసమితి ద్వారా ఎస్.కోట, అనంతగిరి, రామభద్రపురం మండలాలకు చెందిన నలుగురు గిరిజన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000 వంతున నగదు పారితోషికాన్ని అందజేశారు.

జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ నాటి సమరయోధులు ఎంతో పోరాడి సాధించిన స్వాతంత్ర్య పరిమళాల విలువ నేటి తరం వారికి తెలియాల్సి వుందని పేర్కొన్నారు. నగర మేయర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ అల్లూరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందంజ వేయాలన్నారు. డిప్యూటీ మేయర్ లయ యాదవ్, పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ, సహాయ మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు, కార్పొరేటర్ మురళి, అల్లూరి సేవాసమితి ప్రతినిధులు సుధాకర్ రాజు, శివాజీ, రామరాజు, రాంబాబు, సూర్యనారాయణరాజు, జి.ఎస్.ఎస్.రాజు, వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్ : అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పల నాయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మన్యం వీరుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట యోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గారు 1897 జులై 4వ తేదీన జన్మించి 19 24 మే 7వ తేదీన సాయుధ పోరాటంతో స్వాతంత్రం సాధించవచ్చునని 27 సంవత్సరాల వయసులో బ్రిటి సామ్రాజ్యవాదుల చేతిలో మరణించిన అల్లూరి సీతారామరాజు ధైర్యం,త్యాగానికి మారుపేరైన విప్లవ వీరుడు బ్రిటిష్ పాలకు ఎదిరించి సాయిధ పోరాటం చేసిన మన్యప్రాంత విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు.125 సంవత్సరాలు పూర్తి చేసుకుని 126 సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న వేళ ఆయన యొక్క జయంతిని జరుపు కోవడం చాలా శుభ పరిణామన్నారు. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో చాలా పరిమితి వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మహా శక్తిని ఢీకొన్న వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని చెప్పక తప్పదన్నారు.అల్లూరి సీతారామరాజు యొక్క పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అప్పుడే అల్లూరి సీతారామరాజుకు ఇచ్చిన నిజమైన నివాళు లర్పించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ పారిశుద్ధ్య పరిపాలన విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బెలగాం : గొప్ప దేశభక్తుడు అల్లూరి సీతా రామరాజు అని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ అన్నారు. ఈమేరకు పార్వతీపురం మండలం బొడ్డవలస గ్రామంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సభ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కృష్ణాజీ మాట్లాడుతూ మన్యం ప్రజల కోసం అల్లూరి సర్వం త్యాగం చేసారని కొనియాడారు. గిరిజన జాతి కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తని అన్నారు. గిరిజన యువత అల్లూరి మార్గంలో సామాజిక అంశాలపై చైతన్యం కావాలని కోరారు. గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు మాట్లాడుతూ మన్యంలో బ్రిటీష్ పాలకులు సాగించిన దోపిడీ, దౌర్జన్యంపై పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం. రత్నకుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణ, త్యాగనిరతి, సంకల్పానికి అల్లూరి నిదర్శనం అన్నారు. సర్పంచ్ ఎర్రప్ప దొర మాట్లాడుతూ ఆల్లూరి లాంటి వారు చేసిన త్యాగాలవల్లే ఈ గిరిజన హక్కులని అన్నారు. గోచెక్క ఎంపిటిసి సుందర్రావు మాట్లాడుతూ అల్లూరిని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు జన్ని ముత్యాలు, గిరిజన నిరుద్యోగ సంక్షేమ సంఘం నాయకులు ఆరిక ప్రభాకరరావు, ఊర్లక నాగార్జున, బాస్కరరావు, లక్ష్మణరావు, వెంకటేష్ బొడ్డవలస గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

శృంగవరపుకోట : దేశ స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహెూజ్వల శక్తి అని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ కుమార్ అన్నారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ఘనంగా అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను చరిత్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించి అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం రమేష్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన గిరిజనులు, ఇతర అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేసిన ఘనుడు సీతారామరాజు అన్నారు. గిరిజనులకు తమ హక్కులను వివరించి, వారిలో ధైర్యాన్ని పెంపొందించి, అన్యాయాలను ఎదిరించే విధంగా తయారు చేసాడని వెల్లడించారు. చరిత్ర ఉపన్యాసకులు చల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను ఉత్తర భారత దేశ పర్యటన ఆధ్యాత్మిక విలువలను 1922 -1924 మధ్యలో బ్రిటిష్ వారి పైన పోరాటాన్ని వివరించారు. చింతపల్లి, కేడీపేట, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లపై సీతారామరాజు చేసిన తిరుగుబాటును గుర్తు చేశారు. రూథర్ఫర్డ్ కలెక్టర్గా వచ్చిన తర్వాత గిరిజనులు అమాయకమైన ప్రజల్ని నాన్న హింస పెట్టి వలన అతను లొంగిపోవడం జరిగిందన్నారు. మే 17న అతన్ని కాల్చి చంపారని వివరించారు. డాక్టర్ సీవీఎస్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు సొంతంగా ఉన్నతమైనటువంటి విలువలతో కూడినటువంటి భావాలు కలిగిన ఎందరో మహెూన్నత వ్యక్తుల యొక్క జీవిత ఆశయాలు నెరవేర్చుకోవాలని తెలిపారు. బి సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు అల్లూరి జీవిత చరిత్ర స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు.

విజయనగరం : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని హడలెత్తించి మన్యం గుండెల్లో దేవుడై అల్లూరి సీతారామరాజు నిలిచారని ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఇ బి ఉమా శంకర్ అన్నారు.అల్లూరి 126వ జయంతిని సమావేశ మందిరం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆదివాసీల్లో అల్లూరి చైతన్యాన్ని రగిల్చా రన్నారు. ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమథ ప్రభాత్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదుర్కొని అల్లూరి సీతారామరాజు అందరిలో చైతన్య స్ఫూర్తి కలిగించారన్నారు. స్వాతంత్ర సిద్ధి కోసం దేశంలో అన్ని వర్గాల వారు బాగుండాలని పోరాడిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్రం వచ్చి ఇంతకాలం గడుస్తున్నా ఆయన ఆశయాలు నెరవేరలేదు అన్నారు దేశంలో తెల్ల దొరలు పోయి నల్ల ధరలు వచ్చిన దేశంలో దారిద్రం కరువు రైతుల ఆత్మహత్యలు మహిళల హత్యలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఇఇ ఎవిఎస్ రాజన్, ఎస్వి సత్య నారాయణ, డిఇఇ గోవిందరావు,, సునీత, శ్రీలత, కోటేశ్వరరావు, టి.సుధాకర్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలం రామవరం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలమలశ్రీనివాసరావు ఉపాధ్యాయురాలు డి.అనురాధ బదిలీపై వెళ్లారు వీరిని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిరుబండి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ దుస్సాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హెచ్ఎం శ్రీనివాసరావు రామవరం స్కూలుకు వచ్చాక హై స్కూలు రూపురేఖలు మార్చారని 150 మంది విద్యార్థులు ఉన్న స్కూలును 350 మంది విద్యార్థులకు పెంచారని 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచారని అన్నారుఎంపీపీ హైమావతి జైహింద్ కుమార్ మరియు పెద్దల సహకారంతో దేశ నాయకులు విగ్రహాలను ఏర్పాటు చేశారని చెప్పారుపెద్దలు సహకారంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను రిపేర్లు చేయించి రంగులు వేయించి ఉన్నత స్థితికి తీసుకు వచ్చారన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం యశోద ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఆగస్టు నుంచి కొత్త పెన్షన్

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈరోజు చీపురుపల్లి మండలం, అలజంగి గ్రామం మరియు మెట్టపల్లి గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) చీపురుపల్లి మండల పార్టీ సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, వెంకటనర్సమ్మ, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు శిరీష ఈ సందర్భంగా ఎంపీ బెల్లన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారిది అని ప్రస్తావించారు.అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల అందుకుంటా ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో వాటికి కావలసిన ప్రభుత్వ సేవలు యొక్క పత్రాలను ఉచితంగా వారి ఇంటి ముంగిట అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జగనన్న సురక్ష అనే బృహత్తమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గత వారం రోజులుగా గ్రామాలలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలు వివరించి వారికి కావాల్సిన పత్రాలను రిజిస్ట్రేషన్ చేసి నేడు జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమంలో ప్రజల అభ్యర్థించిన ప్రభుత్వ సేవలు యొక్క పత్రాలను అభ్యర్థులకు ఉచితంగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, చీపురుపల్లి మండల పార్టీ సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, వెంకటనర్సమ్మ, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు శిరీష, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన్, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, ఎంపీడీఓ కె. రామకృష్ణంరాజు, తహసీల్దార్ యం.సురేష్, ఈఓపిఆర్డీ అన్నపూర్ణ దేవి, కర్లాం సొసైటీ అధ్యక్షుడు చందక గురునాయుడు(శ్రీను), గొల్లలములగాం సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు, అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాథ్, ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల వెంకటరమణ, మెట్టపల్లి ఎంపీటీసీ మీసాల ఈశ్వరరావు, పార్టీ నాయకులు బెల్లాన త్రినాథ్, మీసాల పైడితల్లి, రేవల్ల సత్తిబాబు, బవిరి రవి, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, చీపురుపల్లి మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, రౌతు భాస్కర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతపై దృష్టి పెట్టండి

- నాడు-నేడు పనులు నెలాఖరుకు పూర్తి కావాలి
- రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సమీక్ష

విశాలాంధ్ర - విజయగనగరం : జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని పాఠశాలల్లో నాడు నేడు పనులు జరుగుతున్న కారణంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి పెట్టి, ప్రమాదాల నివారణకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని పాఠశాలల్లో సెప్టిక్ ట్యాంకు, సంప్ ట్యాంకు, పునాదులు కోసం తవ్విన గోతులు, ఐరన్ రాడ్లు తదితర నిర్మాణ సామగ్రి, మేడ మెట్లు, పై అంతస్తు నిర్మాణం తదితర చోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అటువంటి చోట రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన నాడు నేడు పనులపై కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తరగతి గదుల మరమ్మతులు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతు పనులు ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ పనులు వేగంగా జరగకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. నిధులకు కొరత లేదని, జిల్లాలో పాఠశాలల వద్ద ఇప్పటికే సుమారు రూ.10 కోట్లు నిధులు సిద్ధంగా ఉన్నాయని, వాటిని త్వరగా ఖర్చుచేసి, పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే సిమ్మెంటు, ఇసుక తదితర నిర్మాణ సామగ్రికి కూడా ఇబ్బంది లేదని, విద్యుత్, శానిటరీ పరికరాలను స్థానికంగానే కొనుగోలు చేసుకొనే వెసులుబాటును కూడా ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. అన్నీ అందుబాటులోనే ఉన్నప్పటికీ, నిర్మాణ పనులు వేగంగా జరగడం లేదని అన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణంపై సమీక్షించారు. వెంటనే స్టేజ్ అప్‌డేషన్ చేయాలని, శుక్రవారం నాటికి బిల్లులు అప్‌లోడ్ చేయాలని, ఒక్క బిల్లు కూడా పెండింగ్ ఉండకూడదని ఆదేశించారు. మంజూరైన ప్రతిచోటా పని ప్రారంభం కావాల్సిందేనని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులను ఈ నెలాఖరుకి పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల ప్రాంగణంలో 110 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, మరమ్మతుల స్థితిగతులను మండలాల వారీగా తెలుసుకున్నారు. పాఠశాలలను రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి, అవసరమైన పనులకు ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పంపించాలని సూచించారు. పాఠశాలలకు స్మార్ట్ టివిలు వచ్చిన వెంటనే బిగించాలని, ఇప్పటికే షెడ్యూల్ కూడా జారీ అయ్యిందని తెలిపారు. అధికారులు సమన్వయంతో, మరింత సమర్థవంతంగా పనిచేసి, నాడు నేడు పనులను పరుగులు పెట్టించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో డిఇఓ బి.లింగేశ్వరరెడ్డి, డివిఇఓ ఆర్.సురేష్‌కుమార్, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, ఎంఇఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర - కురుపాం : ప్రజాసమస్యలపై సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష ప్రారంచారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శెట్టి. పద్మావతి అన్నారు..మంగళవారం మండలం లో గుజ్జువాయి పంచాయతీ లో జరిగినటు వంటి జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సంధ్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సువర్ణ పాలన అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలను అందించడం జరుగుతుందని అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారి కోసమే ముఖ్యమంత్రి ఈ పథకాన్ని రూపకల్పన చేశారని ఇంకా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు దూరంగా ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హెచ్. నాగేశ్వరరావు, డిపిఓ బి.సత్యనారాయణ, ఎంపీడీవో వి.వి. శివరామప్ప, మాజీ ఎంపీపీ ఇందిరాకుమారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అమరత్వం,సమరత్వం తల్లి బిడ్డల బంధం లాంటివి

ప్రశ్నించే గొంతులు శాశ్వతంగా మూగ బోవాలా..

కామ్రేడ్ గంటి ప్రసాదం 10 వ వర్ధంతి సభ లో వక్తలు



విశాలాంధ్ర - బొబ్బిలి : పాలకులు దుర్నీతి అరాచకాలను ప్రశ్నిస్తే ఆ గొంతులు శాశ్వతంగా మూగ బోవడమేనా..? పలువురు రాష్ట్రస్థాయి ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో కామ్రేడ్ గంటి ప్రసాదం పదవ వర్ధంతి సభ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమరుల బంధుమిత్రుల సంఘం నేత పద్మ కుమారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు పి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అమరత్వం లేకుండా సమరత్వం సాధ్యం కాదన్నారు. ఈ రెండిటికి తల్లి బిడ్డలు అను సంబంధం ఉందన్నారు. జులై 4తో అల్లూరి సీతారామరాజు, దొడ్డి కొమరయ్య, తెలంగాణ సాయుధ పోరాట విరసం ఆవిర్భావం, అంశాలు కాకతాళీయం జరిగాయ అన్నారు. వర్గ దోపిడి ఉన్నంతవరకు సమర సందేశం సజీవుగా ఉంటుందన్నారు. కామ్రేడ్ గంటి ప్రసాదం విప్లవ దీక్ష, అంకిత భావం ప్రజా కార్మిక కర్షక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపైన పోరాటాల స్ఫూర్తిని కొనియారు. కామ్రేడ్ గంటి ప్రసాదం బొబ్బిలి ప్రాంతానికే పరిమితం కాలేదని అనేక ప్రజా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు. రైతు కూలీలకు, పట్టణ కళాసీ లకు హమాలీలకు దిశ నిర్దేశం చేశారని అన్నారు. విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశములో ఖనిజ సంపదను తీయడానికి ఆడవాళ్ళ నుండి అడివి నుండి ఆదివాసీ గిరిజనులను , సముద్రం నుండి గంగపుత్రులను , పంట భూములు నుండి రైతులను నేటి పాలకులు ఏ విధంగా దోచిపెడుతున్నారో వివరించారు. రష్యా నుంచి దిగుమతి చేసుకునే పెట్రోలియం ఉత్పత్తులు దేశ ప్రజలనే కాకుండా విదేశాలకు అత్యధికంగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఓటును సరుకుగా మార్చి ఓటర్లను ఉచిత పథకాలు పొందిన సోమరీలు గాను కార్పోరేట్ శక్తులు దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు తమటాల అప్పలనాయుడు రాయితీ సత్యం, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మం నాయుడు, ప్రజా కళామండలి రాష్ట్ర బాధ్యులు తూముల సింహాచలం, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ బాధ్యులు మెరిగాని గోపాలం, దాసరి వెంకటరమణ, నల్లి తవిటి నాయుడు, కుమార్ నాయుడు, కామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.